క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి రాక

కుప్పం: రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం కుప్పం రానున్నట్లు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. గుడుపల్లె మండలం గుత్తార్లపల్లె వద్ద వన్నె కుల క్షత్రియ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరవుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని వన్నెకుల క్షత్రియ కులస్తులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేస్తున్న ఎంపీపీ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని వగళ్లవారిపల్లెకు చెందిన రమణారెడ్డికి మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన రూ.65వేల చెక్‌ను ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, నాగిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పులిచెర్ల(కల్లూరు): మండలాభివృద్ధికి అధికారులందరూ సహరించాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో అభివృద్ధి పనులపై ఎంపీపీ సమీక్షించారు. శాఖలపరంగా ఐదేళ్ల కాలంలో జరిగిన వృద్ధిని ఆయా శాఖల అధికారులు తెలియజేయాలన్నారు. ఇంకనూ ఏవైనా చేయవలసిన అభివృద్ధి పనులు ఉన్నపక్షంలో నివేదించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, ఎంపీడీఓ రాజశేఖర్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

వి.కోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో మండలం అభివృద్ధి పథంలో పయనిస్తోందని జిల్లా సాంఘిక సంక్షేమ, సామాజిక సేవ సలహాదారుడు అమరనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక మేజర్ పంచాయతీ హనుమంతనగర్‌లో జెడ్పీ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మోహన్ రాజు, గృహసారథులు కరుణాకర్, రామకృష్ణరాజు, ఆనంద్‌రాజు, చంద్రారాజు, వలంటీర్ బాలాజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనుమ



పశువులను పరుగులు తీయిస్తున్న యువత

పెద్దపంజాణి: మండలంలోని పెద్దకాప్పల్లె పంచాయతీ గ్రామాలలో మంగళవారం కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి ముందు మహిళలు ఆకర్షణీయంగా రంగవల్లులు తీర్చిదిద్ది, గొబ్బెమ్మలను పెట్టి పూజలు చేశారు. ఎద్దులు, పాడి పశువులను అలంకరించి బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో గ్రామ పొలిమేరలోని కాటమరాజు గుడి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించారు. అనంతరం ఎద్దులను పరుగులు తీయించారు. వీటిని నిలువరించేందుకు యువకులు పోటీపడ్డారు. అనంతరం చిట్లాకుప్పకు నిప్పుపెట్టి తీర్థప్రసాదాలు అందజేశారు. బంధువులు, స్నేహితులు రాకతో గ్రామాలన్నీ పండుగ వాతావరణంలో సందడిగా మారాయి.

కుష్ఠు నిర్ధారణకు సర్వే



కుష్ఠు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న అధికారులు

సదుం: స్థానిక సీహెచ్‌సీలో కుష్ఠు వ్యాధి అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు డాక్టరు గిరీష మంగళవారం తెలిపారు. గత నెల 29 నుంచి ఈనెల 12 వరకు కుష్ఠు వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే చేసినట్టు ఆమె చెప్పారు. మొత్తం 60 మంది అనుమానితులను గుర్తించి, వారికి నిర్ధారణ పరీక్షలు చేయగా నలుగురు కుష్ఠు బారిన పడ్డారని తేలిందన్నారు. వీరికి ఆరు నెలల పాటు మందులను ఉచితంగా ఇవ్వనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డివిజినల్ పారా మెడికలాఫీసర్ దేవదాసు, సూపర్‌వైజర్లు ఉదయ భాస్కర్, నీలకంఠ, సీహెచ్‌ఓ మనీషా పాల్గొన్నారు.

పలమనేరు: మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ మనోజ్‌కుమార్ రెడ్డి, ఓట్లు వేసేందుకు బారులు తీరిన విద్యార్థులు, రొంపిచెర్ల: కేజీబీవీలో నిర్వహిస్తున్న మాక్ పోలింగ్‌లో ఓటు వేస్తున్న విద్యార్థులు







ఓటుహక్కు ఓ వజ్రాయుధం

- పలు స్కూళ్లలో మాక్ పోలింగ్
- ఓటు ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసిన అధికారులు

పలమనేరు: రానున్న ఎన్నికలను పురస్కరించుకుని పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించి ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవని, ఎన్నికల్లో తమ ఓటుహక్కు వినియోగించకోవడం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ ప్రక్రియ ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా విద్యార్థులకు తెలియజేయడానికి మాక్‌పోలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఓటు ఎంతో విలువైనదని, ఇది పెద్దలకు కూడా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ కుప్పుస్వామి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఎంఈఓ లీలారాణి, డీటీ సూర్యనాయక్, హనుమంతుస్వామి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలోని అన్ని జెడ్పీ హైస్కూళ్లలో మాక్ పోలింగ్ నిర్వహించి ఓటింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు, ఓటు వేసే విధానం, ఈవీఎంలు, వివి ప్యాట్‌లు ఏ విధంగా పని చేస్తాయి, మొత్తం ఎన్ని గుర్తులు ఉంటాయి, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ బూత్‌లు, పార్టీల గుర్తులు ఎలా ఉంటాయి, పోలింగ్ ఆఫీసర్లు, ఎన్నికల సిబ్బంది పనితీరు, బూత్ కమిటీ సభ్యులు, పూర్తిగా ఎన్నికలు ఎలా నిర్వహించాలి? అనే విషయాలను వివరించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: సామాన్యుని వజ్రాయుధం ఓటు హక్కు అని, దీనిని సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యంలో ఓటరు విలువ పెరుగుతుందని నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం బాబు రెడ్డి అన్నారు. ఓటు ఎలా వేయాలి? అనే అంశంపై మంగళవారం పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ టీచర్ మాధవన్ మాట్లాడుతూ, ఐదేళ్లకోసారి నిర్వహించే ఎన్నికలలో ఓటు హక్కుతోనే ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని, ఎవరైతే ప్రజలకు మేలు చేస్తారనే ఉద్దేశం ఉంటుందో వారికే ఓటు వేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, ఆంజప్ప, గంగాధర్, రాజేష్‌బాబు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: పోలింగ్ విధానంపై స్థానిక జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు తహసీల్దార్ కుమారస్వామి అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు, ఓటర్ల జాబితాలో పేర్లు సరిచూసుకోవడం, ఓటు వేసే విధానం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 సుబ్రమణ్యం, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు ఓటు హక్కు ఆవశ్యకతపై మంగళవారం మాక్ పోలింగ్‌తో అవగాహన కల్పించారు. తహసీల్దార్ చిట్టిబాబు మాట్లాడారు. ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లె: పోలింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఓటుహక్కు వినియోగంపై మంగళవారం మాక్ పోలింగ్‌తో అవగాహన కల్పించారు. తహసీల్దార్ సీతారామన్ మాట్లాడారు. పోలింగ్ కేంద్రం ఏర్పాటు, ఏజెంట్లు, పీఓలు, ఓటర్ స్లిప్పులు.. మొదలైన వాటి గురించి వివరించారు. అలాగే విద్యార్థులకు మాక్ పోలింగ్ ఏర్పాటు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే దొంగ ఓట్లు తదితర విషయాలపై సమస్యలు తలెత్తితే చాలెంజ్ ఓటు వేసే అవకాశం ఉందన్నారు. అలాగే ఈవీఎంలు, సీఏ, వీవీప్యాట్ల నమూనాలను విద్యార్థులకు చూపి వాటి గురించి తెలియజేశారు. ఓటు హక్కును వినియోగించుకునేలా తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఎంఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి, డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులతో పోలింగ్ నిర్వహించే విధానం, పీఓ, ఏపీఓ, ఓపీఓలతో పాటు వివిధ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్ల వారీ విధులు–బాధ్యతలను ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాలల్లోనే మాక్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు విలువను తెలియజేశారు. కేంద్రాలను ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ మాధవరాజు పరిశీలించారు.

సదుంలో..

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. 9, 10వ తరగతుల విద్యార్థులకు పోలింగ్, ఓటుహక్కుపై అవగాహన కల్పించినట్లు హెచ్‌ఎం సుబ్రమణ్యం తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడారు. ఎంపీడీఓ వరప్రసాద్, ఎంఈఓ దామోదర, టీచర్లు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: ఓటు ఒక వజ్రాయుధంతో సమానమని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. మాక్ పోలింగ్‌పై రొంపిచెర్ల కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఓటు హక్కును ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు మాక్ పోలింగ్‌తో అవగాహన కల్పించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓ సుజాత, ఉపాధ్యాయులు నాగమణి, జ్యోతి, హేమలత, మునిలక్ష్మి, దీపిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: స్థానిక జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు ఎంపీడీఓ తాజ్‌మస్రూర్ ఎన్నికలపై మాక్ పోలింగ్‌తో అవగాహన కల్పించారు. ఎన్నికల నియామవళి, ఎన్నికలు నిర్వహించే విధానం, కౌంటింగ్ ఇత్యాది వాటి గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంగవరం: జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న మాక్ పోలింగ్



వి.కోట: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ చిట్టిబాబు, అధికారులు



చౌడేపల్లె: మాక్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న విద్యార్థులు









గుడుపల్లెలో నిర్వహిస్తున్న మాక్ పోలింగ్, సదుం: అవగాహన కల్పిస్తున్న అధికారులు, పుంగనూరు: జెడ్పీ హైస్కూలులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ సీతారామన్, ఎంఈఓలు, పెద్దపంజాణి: ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం బాబు

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ సాయం



రత్నమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న భరత్

గుడుపల్లె: మండలంలోని గుండ్లసాగరంలోని క్రమున్, కాడేపల్లెలోని మునస్వామి, కోట చెంబగిరిలోని రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ మంగళవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రామమూర్తి, చెన్నరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇస్తిమా

- ఏర్పాట్లు పూర్తి చేసిన ముస్లింలు

పుంగనూరు: పట్టణ సమీపంలోని భీమగానిపల్లె క్రాస్ వద్ద బుధ, గురువారాలు నిర్వహించ తలపెట్టిన ఇస్తిమా కార్యక్రమానికి ముస్లింలు ఏర్పాట్లు పూర్తి చేశారు. 20 ఎకరాల భూమిని చదును చేసి షామియానాలు, పెండాల్స్, సౌండ్‌బాక్సులు, స్పీకర్లు, ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. బెంగళూరుకు చెందిన మత గురువులు మౌలానా ఫరూక్‌సాహెబ్, అక్బర్ సాహెబ్, ముఫ్తి అస్లాం సాహెబ్, ఎంఎస్.సర్దార్ సాహెబ్ ధార్మికోపన్యాసాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి హాజరయ్యే వేలాది ముస్లింలకు భోజనం, తాగునీరు, వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇస్తిమా నిర్వహించే ప్రాంతంలో పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ రాఘవరెడ్డి పటిష్ట బందోబస్తు కల్పించారు. ఇస్తిమా ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వైఎస్సార్‌సీపీ సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, కౌన్సిలర్ కిజర్‌ఖాన్, మైనారిటీ నాయకులు అఫ్సర్, ఇబ్రహీం, అర్షద్‌అలి తదితరులు పర్యవేక్షించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, సీమ జిల్లాల ఇన్‌చార్జ్ ఫకృద్దీన్ షరీఫ్

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు



పలమనేరు మండలంలో విధుల్లో చేరిన అంగన్‌వాడీ వర్కర్లు



బైరెడ్డిపల్లె: లేఖలు చూపుతున్న అంగన్‌వాడీలు

పలమనేరు: పలమనేరు ఐసీడీఎస్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు మంగళవారం తెరుచుకున్నాయి. సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ప్రాజెక్టు పరిధిలోని 224 సెంటర్లకు యథావిధిగా వర్కర్లు విధులకు హాజరయ్యారని సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. విధుల్లో చేరుతున్నట్టు వారి నుంచి లేఖలు స్వీకరించినట్టు ఆమె చెప్పారు.

బైరెడ్డిపల్లె: 42 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మంగళవారం విధులకు హాజరయ్యారు. విధులకు హాజరవుతున్నట్టు సీడీపీఓ మాధవీలతకు లేఖలు ఇచ్చారు.

25న యోగా టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూ

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ హోమియో వైద్యశాలలో రెండు యోగా టీచర్ పోస్టులకు ఈనెల 25న గురువారం ఉదయం స్థానిక వైద్యశాలలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు మెడికలాఫీసర్ డాక్టర్ మాధవిలత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇక్కడ ఓ మహిళ, పురుష అభ్యర్థులకు రెండు పోస్టులున్నాయని, మహిళా అభ్యర్థి ఆస్పత్రికి వచ్చే రోగులకు యోగా నేర్పించాలని, పురుష అభ్యర్థి క్షేత్రస్థాయిలోని ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. యోగాలో పీజీ, డిగ్రీ లేదా డిప్లమో చేసినవాళ్లు అర్హులని, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.



పేదలకు అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి దంపతులు

అన్నదానం

పలమనేరు: పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా తన జన్మదినం పురస్కరించుకుని తన సతీమణి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరితో కలిసి సత్యగంగమ్మ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. తొలుత మండీ సుధా దంపతులను పార్టీ నాయకులు సన్మానించారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రవి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ ఆసరా' రూ.7.90 కోట్లు



ఓటర్ల నమోదుపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్

కుప్పం: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 4వ విడత వైఎస్సార్ ఆసరా పథకం కింద ద్వారా కుప్పం మున్సిపాలిటీలోని 746 మహిళా సంఘాల ఖాతాలకు రూ.7.90 కోట్లు విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.రాధిక తెలిపారు. మంగళవారం పట్టణంలోని మెప్మా కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు. నాలుగేళ్లగా మహిళా సంఘాల సభ్యులు ఈ పథకం రూపేణా రూ.31.64 కోట్లు లబ్ధి పొందారని ఆమె చెప్పారు. అలాగే ఓటర్ల జాబితాపై మహిళా సంఘ సభ్యులకు ఆమె అవగాహన కల్పించారు.

నేటి నుంచి నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు

పలమనేరు: నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు ఈ పోటీలకు హాజరు కావాలని, పురుషులు, మహిళలకు వేర్వేరుగా వీటిని నిర్వహించనున్నట్టు తెలియజేశారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

బైరెడ్డిపల్లె: చిన్నతనంలో వివాహాలు చేయడం వలన తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు అన్నారు. జార్జ్, గుణశేఖర్, రామమోహన్ . మండలంలోని బేలుపల్లె, చలగానిపల్లె, ఆకుల కొత్తూరులో మంగళవారం ఆరోగ్య సిబ్బందితో కలిసి జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు జార్జ్, గుణశేఖర్, రామమోహన్ ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భవతులకు, యుక్తవయస్సు బాలికలను రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ్‌చంద్ర, శాలిని, సీహెచ్‌ఓ అనురాధ, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ పాల్గొన్నారు.

ఆప్టా క్యాలెండర్ ఆవిష్కరణ



ఆప్టా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు, అసోసియేషన్ నాయకులు

పలమనేరు: ఆప్టా(ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్) 2024 క్యాలెండర్లను మంగళవారం స్థానిక ఎమ్మార్సీ వద్ద ఆవిష్కరించారు. ఎంఈఓలు సాయిలీల, బాలసుందరం, ఆప్టా జిల్లా నాయకులు మునాఫ్, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తే అధిక పాల దిగుబడి

చౌడేపల్లె: పాడి రైతులు తగిన జాగ్రత్తలు పాటిస్తే అధిక పాల దిగుబడి సాధించవచ్చని పశువైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం పరికిదొనలో వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 180 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి పిడుదుల నివారణకు బ్యూటాక్స్ మందులను పిచికారీ చేశారు. అలాగే ముద్దచర్మ వ్యాధి నివారణకు వ్యాక్సిన్లు వేశారు. గర్భకోశ, ఇతర వ్యాధులతో బాధపడుతున్న పశువులకు పరీక్షల అనంతరం వాటి యజమానులకు మందులను, మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. పాల దిగుబడి పెంపునకు తీసుకోవాల్సిన చర్యలు, చాఫ్ కట్టర్ వలన కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, వాటర్‌షెడ్ చైర్మన్ చలపతినాయుడు, మెంబర్ స్వాతి, బాబు తదితరులు పాల్గొన్నారు.



పరికిదొనలో పిడుదల నివారణకు మందులు స్ప్రే చేస్తున్న దృశ్యం

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి స్పందన



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

బైరెడ్డిపల్లె: మండలంలోని గొల్లచీమనపల్లెలో నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష–2'కు మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో 247 మందికి వైద్యాధికారులు అరుణ్‌కుమార్, విజయ్‌చంద్ర, శాలిని వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, సర్పంచ్ ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ అభినవ్, వైఎస్సార్ సీపీ నేతలు రెడ్డెప్ప గౌడు, నాగభూషణంరెడ్డి, కిశోర్‌రెడ్డి పరిశీలించారు.

శ్రీరాముని ప్రతిమ ఊరేగింపు



పలమనేరు: అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం పురస్కరించుకుని మంగళవారం హిందూ ధర్మ కమిటీ సభ్యులు శ్రీరాముని ప్రతిమను వాహనంలో ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఇది భక్తులకు కనువిందు చేసింది.

వైద్యులు, సిబ్బంది నిరసన

పలమనేరు: రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు స్థానిక పట్టణంలోని ఏరియా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షురాలు సరోజ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లోని తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వైద్యులు మమతారాణి, యుగంధర్, శారద, విజయ, సుకుమారి, జయశ్రీ పాల్గొన్నారు.



విశేషాలంకరణలో బాటగంగమ్మ

వైభవంగా గంగజాతర

బైరెడ్డిపల్లె: మండలంలోని గంగినాయనపల్లెలో మంగళవారం వైభవంగా గంగజాతర నిర్వహించారు. ఉదయం అమ్మవారి శిరస్సును గ్రామ పొలిమేరల్లో ప్రత్యేక పూజలు చేసి, ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. చుట్టుప్రక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద పశువులకు ప్రత్యేక పూజలు చేశారు.

బోస్‌కు ఘన నివాళి

కుప్పం: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకుని మంగళవారం స్థానిక బస్టాండు వద్ద బోస్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్రిటీషర్లపై బోస్ చేసిన పోరాటాన్ని కీర్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రాధిక, కౌన్సిలర్లు సయ్యాద్ ఆలి, గణపతి, నాగరాజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



కుప్పం: సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్



పలమనేరులో..

పలమనేరులో..

పలమనేరు: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులుగా దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటాన్ని నాయకులు స్మరించారు. ఇదే కార్యక్రమాన్ని సామాజిక కార్యకర్త మోహన్ నిర్వహించారు. కార్యక్రమంలో తాతయ్య తదితరులు పాల్గొన్నారు.